## పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి



5

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
గురువారం 13 మార్చి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులకు ఆమోదిస్తూ జీఓ

- స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను 50కి పెంచుతూ జీఓల విడుదల
- సీఎంకి, రెవెన్యూ శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన డిప్యూటీ కలెక్టర్ల సంఘం
- హర్షం వ్యక్తం చేసిన టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రెవెన్యూ చరిత్రలోనే మరో నూతన అధ్యాయం ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు ఉన్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టునే ఉన్నతంగా ఉండేది. దాని కంటే కూడా అత్యున్నతమైన 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడమే కాకుండా జీవోను కూడా బుధవారం విడుదల చేసింది. జీవో విడుదల పట్ల డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 33 పోస్టుల మిగతా 2లో..

## విద్యార్థులు ఒత్తిడిని, పరీక్షల భయాన్ని జయించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది
- పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు
- పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్

3



## మార్చి 18 నుండి 23 వరకు భగత్ సింగ్ వర్ధంతి సభలు



4




## క్రమపద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

4

## మార్చి 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ

- జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.వి. చంద్ర శేఖర్ రావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం.4/2024ను 13 నవంబర్, 2024న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో/ టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు https://khammam.dcourts.gov.in వెబ్‌సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తుమ్మల యుగంధర్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్‌లో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమా నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా వేసవిలో బాటసారి దాహార్తి తీర్చేందుకు పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయటం పట్ల కమిటీకి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా అసోసియేషన్ కి ఎల్లవేళలా అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాలం సతీష్, కన్నం ప్రసన్న, లక్ష్మణ్, సత్యనారాయణ,తారకరామా ఆటోనగర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లికార్జునరావు ఖమ్మం ఫోర్ వీలర్స్ ఆటో టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాషా బాయ్ కార్యదర్శి చారి, ప్రసాద్ సైదులు ఫోర్ వీలర్ ఆటో టెక్నీషియన్స్ అధ్యక్షులు కేశగాని రవి మట్ట భీమయ్య , కనకం రామకృష్ణ ,శామేందర్ రెడ్డి మహేష్ రాజు వెంకన్న సలీం అక్బర్ Sk ముజీద్ పాషా తదితరులు టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులకు ఆమోదిస్తూ జీఓ

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దల కృషి ఫలితంగానే సాధ్యమైందన్నారు. క్యాబినెట్‌లో ఆమోదించడం, ఆ తర్వాత వెంటనే జీవో విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే కాకుండా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టుల సంఖ్యను కూడా 50కి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జీవోను కూడా విడుదల చేసిందన్నారు.

### డీసీఏ కృషి ఫలింగానే సాధ్యమైంది: రెవెన్యూ ఉద్యోగ సంఘాలు



ఉమ్మడి రాష్ట్రంలోనూ సాధ్యం కాని 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సాధించిన ఘనత డిప్యూటీ కలెక్టర్ల సంఘానికే దక్కుతుందని



తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం పేర్కొన్నారు. 33 సెలక్షన్ గ్రేడ్ పోస్టులను సాధించడం, స్పెషల్ గ్రేడు డిప్యూటీ కలెక్టర్ పోస్టులను 39 నుంచి 50కి పెంచడంలోనూ డిప్యూటీ కలెక్టర్ల సంఘం పాత్ర కీలకంగా ఉందన్నారు. రెవెన్యూ శాఖ బలోపేతానికి కూడా క్షేత్ర స్థాయిలో పని చేసేందుకు 10,954 పోస్టులు, కొత్త డివిజన్లు, మండలాలలో 361 పోస్టులను సైతం మంజూరు చేయించిన ఘనత దక్కుతుందన్నారు. అన్ని రకాలుగా కృషి చేసిన ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యోగుల పెండింగ్ బకాయిలను విడుదల చెయ్యాలి...

- టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి డిమాండ్
- టీఎన్జీఓస్ జేఏసీ సమావేశంలో పలు డిమాండ్లపై గళం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని అలాగే పిఆర్సి డిఏలు ప్రభుత్వం విడుదల చేసి ఉద్యోగులకు అండగా నిలవాలని టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్





నాంపల్లి లో టీఎన్జీవోస్ భవన్ లో జరిగిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ మీటింగ్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం తక్షణం చెల్లించాలన్నారు. అలాగే, కొత్త పీ ఆర్ సీ, పెండింగ్ డీఏలు, క్యాష్‌లెస్ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ మరియు ఇతర డిమాండ్లను పరిష్కరించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. అదనంగా, జిల్లా జేఏసీ లను బలోపేతం చేయాలని ఆయన కోరారు. త్వరలోనే ఖమ్మం జిల్లా జేఏసీ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలంగాణ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి దుర్గాప్రసాద్ జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## లక్కినేని శాంతమ్మ గారికి నివాళి



**కల్లూరు, కెరటం న్యూస్**

కల్లూరు మండలం కల్లూరు గ్రామ వాస్తవ్యులు లక్కినేని శాంతమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించటంతో పాటు వారి కుమారులైన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు లక్కినేని వెంకట ప్రసాద్, నిర్మల్ జాయింట్ కలెక్టర్ లక్కినేని కిషోర్ కుమార్ గార్లని పరామర్శించి సానుభూతి తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ శెట్టి రంగారావు..ఈ కార్యక్రమంలో కొత్తా గోపిరెడ్డి, సుదర్శన్ రెడ్డి (రిటైర్డ్ ఎమ్ డి వో) రామ్ మోహన్ రావు, గోపిశెట్టి రంగారావు మరియు మత్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే నిధులు, బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**చింతకాని, కెరటం న్యూస్**



సమగ్ర కుటుంబ సభ్యుల గణన జరిగి దాదాపు నాలుగు నెలలు కావస్తున్న ఇంతవరకు కుటుంబ సర్వే చేసిన సిబ్బంది, ఉపాధ్యాయులకు ఇస్తామన్న హానరోరియం ఇంతవరకు అందించకపోవడం సోచనీయం ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతకాని, మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దారుకి హానరోరియం తక్షణమే విడుదల చేయాలని ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. జనగణన పూర్తయి ఫలితాలు విడుదలై, చట్టాలు చేస్తున్నప్పటికీ దాంట్లో పాత్రధారులై అహర్నిశలు కృషిచేసిన సిబ్బందికి హానరోరియం ఇవ్వడంలో జాప్యం చేయటం సరైనది కాదని.. వెంటనే స్పందించి బకాయిలు మంజూరు చేయాలని టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ మండల శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జీడియస్వి రమణ, తోటకూరి శ్రీనివాస్ రావు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ వెంటనే స్పందించి జిల్లాస్థాయిపై అధికారులకు డిటి గారి ద్వారా లెటర్ రాయటం జరిగింది వెంటనే స్పందించిన తాసిల్దారుకి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు ఒత్తిడిని, పరీక్షల భయాన్ని జయించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది
- పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు
- పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు. కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాలపై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థు లు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాగ్నిజెంట్‌కు ఇద్దరు యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్కు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ దశలలో నిర్వహించిన అర్హత పరీక్షలలో తమ కళాశాలకు చెందిన ఆర్. నితిన్, ఆర్. మృధిని అత్యంత ప్రతిభను కనబరచి ఉద్యోగాలను సాధించారని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్ ద్వారా 45 మంది ఎంపిక చెయ్యగా, హెచ్. ఆర్. రౌండ్కు 4 గురు అర్హత సాధించారని, వీరిలో ఇద్దరు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 4 లక్షల నుండి 6.75 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. 35కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్ కు తమ కళాశాల విద్యార్థులు జెస్సి ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. సూపర్ సెట్ ద్వారా నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత కఠినమైనదని, కమ్యూనికేషన్స్, ఆప్టిట్యూడ్, కోడింగ్ మరియు హెచ్. ఆర్. వంటి వివిధ దశలలోను కూడా తమ విద్యార్థులు రాణించటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5వ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో బీకాం లో కె.మానస 8. 56,ఒ.శ్రీ విద్య 8.45,జి.గోపిక 8.39, డి.శ్రీవర్షిణి 8.38, డి దేవిక 8.29, జి.కుమార్ 8.29 ఎస్.జి. పి . ఏ పాయింట్లు సాధించారన్నారు. అదేవిధంగా బీఎస్సీలో వి.సాయి మేఘన 8.35,వి గంగోత్రి 8.24,బి.శ్రీ లక్ష్మీ 8.19హరిక ఎస్.జి పి. ఏ. పాయింట్లు సాధించారని వెల్లడించారు. అదేవిధంగా బిఏ లో ఎస్.డి. సమ్రీన్ 8.42,ఎస్.కే.ఆయేషా 8.09, ఎస్.డి.ఇఫ్తీజం 7.90 పాయింట్లు సాధించి ఆర్జేసి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్దులకు దీటుగా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. 2024బి25 సంవత్సరంలోనే అత్యధికంగా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు సాధించిన ఏకైక కళాశాల ఆర్జేసి అని తెలిపారు.దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షణ నే కారణమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకుల ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యాచరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.



## డా కేర్ హెూమియోపతి' ఉచిత మెడికల్ క్యాంప్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్థానిక చర్చ్ కాంపౌండ్ సెంటర్ గాంధి పార్క్ గ్రంధాలయ ఆవరణలో బుధవారం నాడు 'డా కేర్ హెూమియోపతి' ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు వంద మందికి పైగా పార్క్, గ్రంధాలయం విజిటర్స్‌కి, చుట్టుపక్కల వ్యాపారస్తులకు ఫ్రీగా బిపి, షుగర్ మొదలగు పరీక్షలు చేసి ఉచితంగా హెూమియోపతి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ షేక్ అష్రఫ్ఉద్దీన్ మాట్లాడుతూ డా కేర్ సంస్థ సిఎండి డా ఏఎం రెడ్డి సహకారంతో పట్టణ వ్యాప్తంగా ఉచితంగా క్యాంప్ లు నిర్వహిస్తూ వైద్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా హెూమియోపతి మందుల ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు లో సహకరించిన గ్రంధాలయ సిబ్బందికి డా కేర్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వారితో పాటు క్యాంపు లో ఖమ్మం బ్రాంచ్ పిఆర్ఓ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఫార్మాసిస్ట్ ఆశ కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బోరుబావికి శంకుస్థాపన చేసిన యువనేత యుగంధర్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరం 3 టౌన్ ప్రాంతంలోని సారధి నగర్ రామాలయం నందు భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం కల్పించాలని సదుద్దేశంతో 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు అల్లే సాయికిరణ్ తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్న బోరు బావికి యువ నేత,బడుగు బలహీనర్గాల ఆశా జ్యోతి తుమ్మల యుగంధర్ శంకుస్థాపన చేశారు. వందలాది మంది కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు,నాయకులు,కార్యకర్తలు విచ్చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజా అవసరాలను తెలుసుకుని వారి కష్ట నష్టా లను గమనించి వారికి చేయూత అందిస్తున్న నాయకులకు అభినందనలు తెలియచేసారు. ప్రజావసరాలను గుర్తెరిగి మసలుకోవాలని, అందుబాటులో ఉండి తమకు చేతనైన సాయం చేయాలని హితవు పలికారు. వేద మంత్రాలతో అర్చకులు పూజాది కార్యక్రమాలు గావించి యువ నేత చేత కొబ్బరి కాయ కొట్టించి బోర్ మిషన్ ప్రారంభించారు. 20 అడుగులలోనే గంగమ్మ ఎగిసి పడి జల దారలు నింగి వైపు దూసుకెళ్ళినవి. ఆ దృశ్యాన్ని కళ్ళారా చూసిన ఆ ప్రాంత ప్రజలు మంత్రి గారి కొడుకు చెయ్యి చాలా మంచిదని నీటి ఎద్దడి నెలలో కూడా జలసిరులు కురిపించారని గుస గుసలాడుకున్నారు. ఇదంతా తుమ్మల గారి పుణ్యమేనని మరికొందరు కొనియాడుకున్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం వైరాలో అధిక సాంద్రత పద్ధతిపై కిసాన్ మేళా



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరాలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 12.03. 2025 న కిసాన్ మేళా నిర్వహించబడినది. దీని ముఖ్య ఉద్దేశం ఏమనగా అధిక సాంద్రత పద్ధతిలో రైతులకు అవగాహన కల్పించుట మరియు క్షేత్ర సందర్శన. ఈ కార్యక్రమమున పత్తి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి వీరన్న అధిక సాంద్రత పద్ధతిలో వివిధ మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి వెంకన్నగారు లాభదాయక వరి సాగు పై సలహా సూచనలను రైతులకు అందించారు. అపరాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే రుక్మిణి దేవి యాసాంగికి అనువైన అపరాల రకాల ఎంపిక మొదలుకొని కోత వరకు చేపట్టవలసిన వివిధ యాజమాన్య పద్ధతులను నిశదీకరించిరి ఈ కార్యక్రమమునకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవీ మధుసూదన్ అనుబంధ రంగాలలో సలహాలు సూచనలను అందజేశారు. కిసాన్ మేళాలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసిన రైతులు తమ తమ అనుభవాలను కూడా ఇతర రైతులతో పంచుకొని ఈ కిసాన్ మే లకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతు సహోదరులు ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ కంపెనీలు కూడా తమ తమ ఉత్పత్తులను ప్రదర్శించి ఈ కార్యక్రమములో ఈ కేంద్ర సిబ్బంది ప్రోగ్రాం కోఆర్డినేటర డాక్టర్ కే రవికుమార్ ఇక్కడ పని చేయిస్తున్న మిగతా ప్రొఫెషనల్ అందరు కూడా సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

# క్రమపద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు



అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్‌కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో



యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాల ని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగి స్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 18 నుండి 23 వరకు భగత్ సింగ్ వర్ధంతి సభలు

- ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడుదాం
- మోడీ కుహనా దేశభక్తిని ఎండగడదాం
- దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంభం
- భగత్ సింగ్ రాజగురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో పోరాడుదాం
- పోస్టర్ ఆవిష్కరణ చేసిన పి.వై.ఎల్, పి.డి.ఎస్.యు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



దేశం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కిన కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా జరపాలని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేష్‌లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతి సభలు పోస్టర్ లను బుధవారం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను చిరుప్రాయం అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాన్ని నాటి యువత స్ఫుర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు లేక, అమెరికా లాంటి దేశాలకు వెళ్తే, అక్రమ వలస దారులను ట్రంప్ ప్రభుత్వం మన దేశీయులను పట్టుకొని కాళ్లకు సంఖ్యలు వేసి, యుత ఖైదీలను తీసుకువచ్చినట్లు తీసుకువచ్చినా, మోడీ కనీసం ఖండించ లేదన్నారు. దేశ సంపదను అంతా కార్పొరేట్లకు అప్పనంగా అమ్ముతూ స్వదేశీ జపం చేస్తున్న నరేంద్ర మోడీ దొంగ దేశభక్తికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకి కనీసం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూయించక పోవడం వలన, పక్క రాష్ట్రాలకు, పరాయి దేశాలకు సైతం వలస వెళ్లాల్సి వస్తుందన్నారు. మోడీ ప్రభుత్వంపై విద్యార్థి యువకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ పి వై ఎల్ నగర కార్యదర్శి మక్కా రవీందర్ పి వై ఎల్ నాయకులు లక్ష్మణ్ ప్రమోద్ శివ రాకేష్ పిడిఎస్యు నాయకులు వినయ్ యశ్వంత్ సాదిక్ పృథ్వి వెంకటేష్ ప్రసాద్ పి వెంకటేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి

- కెరళ తరహాలో ఉపాధి హామీ పథకం అమలు చేయాలి
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి
- డంపింగ్ యార్డ్ ఎర్పాటు చేయాలి
- రేషన్ కార్డులు, పించన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకు యన్.యస్.పి క్వార్టర్స్ స్థలాన్ని కేటాయించాలి.
- వైరాలో ప్రెస్ క్లబ్ ఎర్పాటు చేయాలి.
- సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో వందల సంఖ్యలో ప్రజలు మున్సిపాలిటీ వద్ద మహా ధర్నా



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఎర్రదండు పోరుబాట పట్టారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుండి మున్సిపాలిటీ పరిధిలో చేసిన సర్వేలో ప్రజలు తెలిపిన పలు రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైరా మున్సిపాలిటీ వద్ద వందల సంఖ్యలో ప్రజలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో బారీగా పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని, ఇందిరమ్మ కాలనీ వద్ద వాగుకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని, పల్లిపాడు డబల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద, గంధం టవర్స్ వద్ద శాశ్వత సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, సత్రం బజార్ రోడ్డు డ్రైనేజీ పునః నిర్మించాలని, కెరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, కరెంటు లైన్లకు మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలని, పెండింగులో ఉన్న రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రధానమైన డ్రైనేజీలను, అంతర్గత రోడ్లు నిర్మించాలని, సోమవరంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, గండగలపాడులో శ్మశాన వాటికను నిర్మించాలని, జర్నలిస్టులకు యన్.యస్.పి క్వార్టర్స్ స్థలాన్ని కేటాయించాలని, వైరాలో ప్రెస్ క్లబ్ ఎర్పాటు చేయాలని, నివాస గృహాలు అన్నింటినీ అన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని, కోతులు, కుక్కల బెడదను నివారించాలని, కాల్చాలి స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి పారిశుద్ధ్యం మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కమిషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు. అదికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమీషనర్ వేణు మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను పై అదికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబొయన నాగేశ్వరావు, దిగ్గి కృష్ణ, మచ్చ మణి, తోట నాగేశ్వరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబొయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, పైడిపల్లి సాంబశివరావు, రాచభంటి భత్తిరన్న, అనుమొలు రామారావు, తోట కృష్ణవేణి, కామినేని రవి, మల్లెంపాటి రామారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, మల్లేంపాటి ప్రసాదరావు, సంక్రాంతి పురుషోత్తం, కంసాని మల్లికాంబ, ఒర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో తీర్పును మేము స్వాగతిస్తున్నాం

- మాదిగ న్యాయవాదుల కో ఆర్డినేషన్ కమిటీ ఖమ్మం జిల్లా





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

2018వ సంవత్సరం నలగొండ జిల్లాలో సంచలనం సృష్టించిన కులంకార మరణహోమం సంఘటన దళితుడైన ప్రణయ్ అగ్రవర్ణ కులానికి చెందిన అమ్మాయి అమృతను ప్రేమ వివాహం చేసుకున్నాడని అమృత తండ్రి మారుతీ రావు సుపారి ఇచ్చి సుభాష్ మరికొందరు కలిసి పథకం ప్రకారం అతికిరాతంగా ప్రణయ్ ను నరికి చంపారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ప్రణయ్ హత్య కేసు నిందితులకు కోర్టు శిక్ష విధించింది. ఏ2గా ఉన్న సుభాష్ కు ఉరిశిక్ష , మిగిలిన ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ తీర్పును మాదిగ న్యాయవాదుల కోఆర్డినేషన్ కమిటీ ఖమ్మం జిల్లా తరఫున స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ హత్య తర్వాత చాలా పరువు హత్యలు జరిగాయి. వారందరికీ ఈ తీర్పు కనువిప్పు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు తేళ్ళూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు చేకూరి ముక్తేశ్వరావు, ప్రధాన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కందుల ప్రసాద్ రావు, కోశాధికారి నార్లపాటి అరుణ్ కుమార్, కల్చర్ కన్వీనర్ పమ్మి రవి, గౌరవ సలహాదారులు బివి రాఘవులు, బొమ్మెర రామ్మూర్తి, బొడ్డు రాములు, సభ్యులు కె యాకోబు, వేల్పుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ తానునాయక్ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం!

- ఎం ధర్మనాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

గిరిజన హక్కుల కోసం మరో పోరాటం హైదరాబాద్ చార్మినార్ దగ్గర కామ్రేడ్ తానునాయక్ పోరాట స్ఫూర్తితో పోరాటాన్ని ఉధృతం చేయాలని తానునాయక్ వర్ధంతి మార్చి 20న సభను విజయవంతం చేయాలని గోడ పోస్టర్లు విడుదల చేశారు. తాను నాయక్ పోరాట స్ఫూర్తి కి ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్ జిల్లా అధ్యక్షులు వి రామ్ కుమార్ నాయక్ సిఐటియు జిల్లా కార్యదర్శి కిషన్ నాయక్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ శీను తదితరులు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజల విముక్తి కోసం భూమి కోసం భుక్తి కోసం జరిగినటువంటి పోరాటంలో తాను నాయక్ పాత్ర విరోచితమైనదని వారు అన్నారు భూములు పంపకాలు జరిగాయని సంక్షేమ ఫలాలు అందాయని తమ హక్కుల కోసం పోరాటాన్ని మరోసారి ఉధృతం చేయాలని వారు అన్నారు ఇప్పటికి గిరిజనులు అడుగులను ఆసరాగా చేసుకునే జీవిస్తున్నటువంటి వాళ్ళకి దూరం చేసే కుట్ర జరుగుతున్నదని తమ భూమి తమకు దక్కే విధంగా లేదని పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో గిరిజనులు చిక్కుకుపోయి ఉన్నారని వారు అన్నారు గిరిజనులకు స్వేచ్ఛ స్వాతంత్రం కోసం మరోసారి తాను నాయక్ పోరాట స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు తాను ను నాయక్ వర్ధంతి సభలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సభలు సమావేశాలు నిర్వహిస్తూ తమ పోరాట స్ఫూర్తిని ప్రజలకు చాటి చెప్పాలని వారు అన్నారు.



## హాట్ స్పాట్ కేఫ్ ను ప్రారంభించిన డా.తుమ్మల యుగంధర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ నాయకురాలు షేక్ చాంద్ బేగం అల్లుడు షేక్ జానీ నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాట్ స్పాట్ కేఫ్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హాట్ స్పాట్ ప్రొప్రైటర్ షేక్ జానీ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో పాల్గొని ఉపవాసం ఉన్న మైనార్టీ పెద్దలను, సోదరులను అలింగనం చేసుకుని ఒక్కపొద్దు విడిపించిన యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్స్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, ఎండి ఆశ్రీఫ్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు) బాణాల లక్ష్మణ్, గుడవర్తి శీను, ఎక్స్ మేయర్ పాపలాల్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ మరియు 44వ డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుడిపూడి జగదీష్ మరియు హాట్ స్పాట్ యాజమాన్యం తుమ్మల యుగేందర్ కి మరియు వచ్చిన కార్పోరేటర్స్ అందరికీ గౌరవంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కేఫ్ ను పనులు మొదలుపెట్టిన దగ్గర నుండి ఇవాల్టి దాకా దగ్గరుండి ఇప్పటివరకు అన్ని పనులను చూసుకొని మాకు ఇంత మంచి సెంటర్ లో బిజినెస్ చేసుకోవడానికి కారకులైన మా 44వ డివిజన్ యంగ్ డైనమిక్ లీడర్ గుడిపూడి జగదీష్ కి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

